క్లుప్తంగా

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

వేంపల్లె : కార్మికుల హక్కుల కోసం ఈనెల 16వ తేదీన గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జి.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జీటీ ఫంక్షన్ హాలులో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామాంజనేయులు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని సంఘాలు ప్రతినిధులు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సి.బాదుల్లా, జిల్లా నేత చంద్రశేఖర్, సీపీఐ కార్యదర్శి వెంకటరాములు, భవన నిర్మాణ కార్మిక నేతలు, ఆశా వర్కర్ల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

ఎర్రగుంట్ల : గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నిడుజివ్వి గ్రామంలోని తన నివాస గృహంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఆరు మండలాలలోని గిరిజనుల సమస్యలను ఆయన చర్చించారు. ఎన్‌టీఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు కే గంగాధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు డి. జ్యోతి, మహిళా కార్యదర్శి సునీలాకుమారి, ఎన్‌టీఎఫ్ సలహాదారులు కే శ్రీనివాసులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గలేటిపల్లి–కొత్తపేట సరిహద్దుల్లో వెలసిన గంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో అలంకరించారు. కోరికలు తీరిన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో విందు భోజనాలు చేశారు. ఆలయ ఆవరణలోని పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం


శివపార్వతుల కల్యాణోత్సవం

పులివెందుల టౌన్ : పట్టణంలోని శ్రీమిట్టమల్లేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ఆదివారం ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. వెన్నపూస మల్లికార్జునరెడ్డి దంపతులు ఆలయ అర్చకులు రుద్రమూర్తి ఆధ్వర్యంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి రమణ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : స్థానిక దొండపాడులోని శివాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణం తిలకించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

14న వైఎస్సార్ ఆసరా కార్యక్రమం


మార్కెట్ యార్డు ఆవరణాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

సింహాద్రిపురం : స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఈనెల 14వ తేదీన బుధవారం వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణాన్ని ఆయన పరిశీలించి చదును చేయించారు. ఈ సభకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొంటారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోలు ప్రారంభం

రాజుపాళెం : మండలంలోని టంగుటూరు రైతు భరోసా కేంద్రంలో సోమవారం నుంచి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి శివరామకృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

భక్తి శ్రద్ధలతో ఆత్మార్పణ దినోత్సవం


పులివెందులలో ప్రత్యేక అలంకరణలో వాసవీమాత


కమలాపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం, కళశాలతో ఊరేగింపుగా వస్తున్న ఆర్యవైశ్య మహిళలు

కమలాపురం : పట్టణంలోని పొట్టిశ్రీరాములు రోడ్డులో వెలసిన అమ్మవారి శాలలో శ్రీ మత్కన్యకా పరమేశ్వరీదేవి ఆత్మార్పణ దినోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకటరమణ, మహిళా మండలి అధ్యక్షురాలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో స్థానిక రైల్వే గేటు సమీపంలోని సీతా రామాలయం నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు102 కళశాలతో మహిళలు ఊరేగింపుగా తరలి వచ్చారు. ఆలయ అర్చకులు పవన్‌కుమార్ మంత్రోచ్చారణలతో అమ్మవారికి 102 కళశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో పుష్పయాగం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం ఏర్పాటు చేశారు.

పలివెందులలో

పులివెందుల టౌన్ : స్థానిక అమ్మవారిశాలలో ఆదివారం వాసవీమాత ఆత్మారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి దేవికి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ దంపతులు పూజ కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేంపల్లెలో


వేంపల్లెలో కలశాలతో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మహిళలు

వేంపల్లె : పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఆర్యవైశ్య కులదేవత శ్రీవాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వాసవీమాతకు 102 కలశాలతో పాలాభిషేకం, గణపతి పూజ, పుణ్యావచనం, తదితర విశేష పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆర్.సురేంద్ర దంపతులచే చండీ హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిశాలలో ఏర్పాటు చేసిన అగ్ని గుండ ప్రవేశంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీవాసవీ కల్యాణ మండపం, ఆవోపా, ఆవోపా మహిళా విభాగం, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : మండలంలోని చిన్నదండ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మేకలబాలయపల్లెలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీపీపీ ఏర్పాటైనప్పటి నుంచి ఈ గ్రామ ప్రజలు వాటర్ ప్లాంట్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఈ గ్రామానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హాయంలోనే ఈ గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారంతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ ప్రజలకు శుద్ధినీరు అందుబాటులోకి వచ్చిందన్నారు. అనంతరం చిలంకూరు గ్రామంలోని సీఎస్ఐ చర్చి కమిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు పొన్న శ్రీను, ఎంపీటీసీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, నాయకులు సుబ్బరాయుడు, గుర్రప్ప, పాములేటీ, రామచంద్రుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


కారపురెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ చంద్రారెడ్డి

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డిలు తెలిపారు. మండలంలోని గంగనపల్లె, నాగాయపల్లె గ్రామ పంచాయతీల్లో రెండు టీమ్‌లుగా ఏర్పడి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని పిలువు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు నాగమల్లారెడ్డి, సుబ్బరత్నమ్మ, ఈశ్వరయ్య, సర్పంచ్‌లు నాగమల్లేశ్, సురేఖ మాజీ పొలతల ఛైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద పుల్లారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న ప్రధాన లక్ష్యం


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : అభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని దండుపల్లెలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అలాగే ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు.

కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు పథకాలను అందించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మూలె రామలక్షుమ్మ, సర్పంచ్ సుబ్బరాయుడు, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, జయప్రకాశ్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, నరేంద్రారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజీఆర్ గణిత ప్రతిభా పరీక్షకు విశేష స్పందన


ప్రతిభ చూపిన విద్యార్థినికి బహుమతిని అందిస్తున్న ఎస్ఐ, ఎంఈఓ తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని పాత సత్రంబడి పాఠశాలలో నిర్వహించిన సీజీఆర్ గణిత ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. ఆదివారం 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించారు. రిటైర్డు హెడ్మాస్టర్ దివంగత చాపాటి గంగిరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు, ఎన్ఆర్ఐ చాపాటి మధుసూదన్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరపున ఈ పరీక్ష నిర్వహించారు.

ఈ పరీక్షల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులతోపాటు కన్సలేషన్ బహుమతులను అందజేశారు. ఎస్ఐ అరుణ్‌రెడ్డి, ఎంఈఓ రామానాయుడులు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి ఏటా ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్న మధుసూదన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శరవేగంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు


ఎర్రగుంట్ల 6వ సచివాలయంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయిస్తున్న సిబ్బంది

ఎర్రగుంట్ల : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తోంది. ఇప్పటికే పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందజేసింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఇళ్ల స్థలాలు ఇచ్చిన అక్క చెల్లెమ్మలకు స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇటీవల ప్రభుత్వం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని జీఓ విడుదల చేసింది. వార్డు అడ్మిన్, పంచాయతీ కార్యదర్శులను జాయింట్ సబ్‌రిజిస్ట్రార్లుగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఎర్రగుంట్ల మండలం, మున్సి పాలీటీలలో 23 సచివాలయాల్లో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి.

వీఆర్‌ఓలు, అడ్మిన్లకు బాధ్యతలు..

ఎర్రగుంట్ల మండలంలో 14, మున్సిపాలీటీలో 9 సచివాలయాల్లో కలిపి 1753 మందికి గాను 1532 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఇంకా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. సచివాలయాల్లో అడ్మిన్, వీఆర్‌ఓలు రిజిస్ట్రేషన్లను వేగవంతం చేసేలా చర్యలు తీసుకున్నారు.

ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ..

ఎర్రగుంట్ల మండలం, మున్సిపాలిటీలలో తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ వారి పరిధిలోని సచివాలయాల్లో ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. వీరందరు ఉదయం నుంచి సచివాలయాలను పర్యవేక్షణ చేస్తూ ఏప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందిస్తున్నారు.

రిజిస్ట్రేషన్ వివరాలు ..

నియోజకవర్గం:	జమ్మలమడుగు
మండలం :	ఎర్రగుంట్ల రూరల్, అర్బన్
సచివాలయాలు :	14(రూరల్), అర్బన్ (9)
రిజిస్ట్రేషన్ చేయనున్న పట్టాలు :	781(రూరల్), 1154(అర్బన్)
ఎర్రగుంట్ల టిడ్కో ఇళ్లు	1584 (518 ఇప్పటికి పూర్తి)

రిజిస్ట్రేషన్ పూర్తి



అర్బన్ పరిధిలో టిడ్కో ఇళ్లు 1584, నవరత్నాలు పథకంలో 1154 మంది లబ్ధిదారుల ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్నాం. రెవెన్యూ శాఖ సమన్వయంతో సచివాలయ అడ్మిన్, వీఆర్‌ఓ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. సాధ్యమైనంత త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– రామకృష్ణ(కమిషనర్, ఎర్రగుంట్ల మున్సిపాలీటీ).

లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి



పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టింది. ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు ఎవరైన ఉంటే వెంటనే సచివాలయాల వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

– సౌజన్యలక్ష్మీ (తహసీల్దార్, ఎర్రగుంట్ల)

పారదర్శకంగా ఓటర్ల జాబితా


మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేశులు

పులివెందుల టౌన్ : నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పారదర్శకంగా ఓటర్ల జాబితాను రూపొందించామని ఆర్డీఓ, ఈఆర్‌ఓ వెంకటేశులు తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సవరిస్తామన్నారు. ఈ ఏడాది జనవరి 22వ తేదీన ఓటర్ల తుది జాబితా ముసాయిదా విడుదల చేశామన్నారు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 301 పోలింగ్ కేంద్రాలలో తుది జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశామన్నారు. ఈ తుది జాబితా (ఎలక్ట్రోరల్ రోల్ ప్రత్యేక సవరణ 2024)లో 1,10,829 మంది పురుష ఓటర్లు, 1,16,605 మంది మహిళా ఓటర్లు, 19 మంది ట్రాన్స్‌జెండర్స్ కలిపి మొత్తం 2,27,453 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. అలాగే నియోజకవర్గంలో 403 సర్వీసు ఓటర్లు ఉన్నారన్నారు. ఫైనల్ పబ్లికేషన్ జనవరి 22వ తేదీన ప్రచురణ ప్రకారం మొత్తం చేర్పులు 7,811 కాగా తొలగించి ఓటర్లు 5,735గా నమోదయ్యాయన్నారు. తుది జాబితా ప్రకటించిన అనంతరం పులివెందుల నియోజవర్గానికి సంబంధించి ఈనెల 10వ తేదీవరకు ఫారం–6లో 1003, ఫారం–7లో 347, ఫారం–8లో 1185 మొత్తం 2535 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందన్నారు. వీటిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో సంబంధిత ఫారంలోనూ, ఆన్‌లైన్ ద్వారా అందే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. తహసీల్దార్ రమేష్ బాబు, ఎలక్షన్ డీటీ జగదీష్, విలేకరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన విద్యార్థిని

పులివెందుల టౌన్ : కేంద్ర ప్రభుత్వం విద్యా, వైజ్ఞానిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10, 11 తేదీలలో బద్వేలు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పులివెందుల శ్రీవిద్యాధరి పాఠశాలకు చెందిన ఎం.షర్మి మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైందని ఆ పాఠశాల సీఈఓ భానుప్రకాష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కడప ఆర్‌జేడీ రాఘవరెడ్డి, జిల్లా సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారి ప్రభాకర్‌రెడ్డిల చేతులమీదుగా తమ పాఠశాల విద్యార్థికి మొదటి బహుమతి మెమెంటోను అందించారు. తమ విద్యార్థి ప్రతిభపట్ల పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు అభినందనలు తెలిపారు.

పేదల సంక్షేమంపైనే చిత్ర నిర్మాణం


సినిమా టిక్కెట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, తదితరులు

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల ఆధారంగా తీసిన సినిమా యాత్ర–2 అని ప్రతి ఒక్కరు తప్పకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డిలు తెలిపారు. గత నాలుగు రోజులుగా పట్టణంలోని మారుతి థియేటర్‌లో యాత్ర –2 సినిమా ప్రదర్శించబడుతోంది. పులివెందుల ప్రాంత ప్రజలేకాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రజలందరూ యాత్ర–2 సినిమాను చూసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలో ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో వాటి వివరాలు చిత్రంలో క్షుణ్ణంగా చూపించారన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యాత్ర–2 సినిమాను చూడాలన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ


లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీకార్డులను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న

పులివెందుల రూరల్, టౌన్ : స్థానిక 26వ వార్డులోని నగరిగుట్టలో ఆదివారం లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీకార్డులను వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పంపిణీ చేసి మాట్లాడారు. గతంలో రూ.5 లక్షలు ఉండే ఆరోగ్య శ్రీ కార్డు పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల వరకు పెంచిందని, క్యాన్సర్ వ్యాధిపై పరిమితి లేదని, ప్రతి పేద కుటుంబం ఒక ఏడాది కాలంలో రూ.25 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చునన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రామాయణ పఠనం


రామాయణ పఠనంలో భాగవత భక్త సమాజ సంస్థ ప్రతినిధులు

సింహాద్రిపురం : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భానుకోట సోమేశ్వర స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న రామాయణ పఠనం ఆదివారం నాటితో ముగిసింది. ఈ సందర్భంగా భాగవత భక్త సమాజ సంస్థ దాతల సహాయ సహకారాలతో 108 శ్రీరామ నామ జపాలు జరిపించారు. కార్యక్రమంలో భాగవత భక్త సమాజ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, ఉపాధ్యక్షుడు బయపురెడ్డి, ఆలయ అర్చకులు, భక్త సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్ : స్థానిక శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప సహకారంతో సూర్య డ్యాన్స్ అకాడమి మాస్టర్ సూర్య మదనపల్లె శిష్య బృందం జానపద, వెస్ట్రన్ నృత్యప్రదర్శనలు ప్రదర్శించారు. శిల్పారామ ఏఓ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

తెలంగాణ గ్రామం, రంగారెడ్డి జిల్లా హైదరాబాదు నగరంలో నివసించుచున్న శ్రీ సుంకిరెడ్డి నల్లప్పగారి ప్రవీణ్ కుమార్‌రెడ్డి S/o గంగిరెడ్డి ఇచ్చిన సూచనల మేరకు క్రింద షెడ్యూలులో చూపించిన 1,2,6,7 ఐటమ్‌ల ఆస్తిలో 1/2 (అర్ధం) భాగం హక్కు కలదని భాగ పరిష్కారం కోరుతూ మరియు 3, 4, 5 ఐటమ్‌లు తనకు పూర్తి హక్కు కలదని Declaration of Title కోరుతూ గౌ॥ ప్రొద్దుటూరు Senior Civil Judge కోర్టులో సివిల్ దావా O.S.No.7 of 2024 గా దాఖలు చేసివున్నారు. మరియు సదరు అన్ని ఆస్తులు అమ్మకూడదని Injuction కోరుతూ I.N. No.214/2024 దాఖలు చేసివున్నారు. సదరు కేసు వాయిదా (ప్రతివాదులు 1 నుండి 6 హాజరు కొరకు 12.03.2024న వేసివున్నారు. సదరు కేసులో మొదటి ప్రతివాది మరియు మా కక్షిదారుల తండ్రి అయిన గంగిరెడ్డి గారు ఆస్తులు అన్యా క్రాంతం చేయుట కొరకు అమ్మచూపుతున్నారని తెలిసినది. కావున సదరు ఆస్తులు ఎవరైనా అమ్మిన, కొన్న చెల్లనేరవని, అట్లు కొన్నచో వారు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని మరియు ఎలాంటి హక్కులు సంక్రమించవని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

Item No.1: S.No.1/1 Ac.4.78 Cents Wide ఖాతా నెం.20 అలదిన గ్రామ పొలం.

Item No.2: S.No.558-1/B Ac.2.28 Cents ఖాతా నెం.805, లింగాల పొలం.

Item No.3: S.No.629, మొత్తం విస్తీర్ణం Ac.0.06 Cents & 0.25Sqlinks యర్రగుంట్ల గ్రామపొలం.

Item No4: S.No.629-a) Ac.0.06 Cents 174 Sqlinks, Plot No.15,యర్రగుంట్ల గ్రామపొలం. b) Ac.0.12 Cents 148 Sqlink, Plot No.21 & 22

Item No.5: S.No.686/2-B, Ac.0.05 Cents ఇంటి కట్టడంతో సహ యర్రగుంట్ల గ్రామపొలం.

Item No.6: పాయసంపల్లె గ్రామ ఇ.నెం.3/84 విస్తీర్ణం Ac.0.14 Cents S.No.7/48.

Item No.7: పాయసంపల్లె గ్రామపొలం S.No.47 విస్తీర్ణం Ac.0.22 Cents వామిదొడ్డి కల్లం.

M.SURESH KUMAR, M.A., B.L., Advocate, Kadapa.